HAPPY DAY

మహా సిటీ

# నమస్తే NRI.నెట్

World Digital News Portal For NRI Telugus

ఫిబ్రవరి, 2023 సంపుటి 12, సంచిక 9

www.namastenri.net






ఆటాకు కొత్త టీమ్...అధ్యక్షురాలిగా మధు బొమ్మినేని 7వ పేజీలో...



తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్.. 4వ పేజీలో...




తాల్ సంక్రాంతి సంబరాలు 2023 10వ పేజీలో...






టిటిఏ అధ్యక్షుడిగా వంశీరెడ్డి బాధ్యతల స్వీకరణ 6వ పేజీలో...







దిగ్గజాలను కోల్పోయిన సినీ పరిశ్రమ జమున, విశ్వనాథ్, వాణీ జయరాం12 వ పేజీలో...

# Invest in your Hyderabad
# The best time is now!

30 YEARS OF TAKING LIVES FORWARD

SRI ADITYA
HOMES PRIVATE LIMITED
*Taking lives forward!*

Dollar to Rupee values are at a historic low and **Hyderabad's residential real estate** is witnessing the highest appreciation across India.

Owing to the global pay parity on rise, more NRIs are now moving back to India, expecting a continuity in lifestyle and amenities.

Interest rates in the US are increasing and are now on part with Indian interest rates. But the rate and pace of appreciation of Indian real estate holdings are far superior than that of the USA.

## Where Luxury Turns into An everyday Experience

3BHK Ready-to-move-in Apartments
**@ O.U. Colony, Shaikpet**

**Starting at 1.5 Cr**

6 Towers | 6 Acres | 1770 - 2390 Sft
522 Units | GHMC Approved

ADITYA ATHENA

81519 99639



## Come Home To your private Space

An extraordinary enclave of
**23 Limited Edition Villas**

Ensconced in the lap of nature at
**MANCHIREVULA**

ADITYA SANCTUM

89779 19639



## The Grand Life Inspired by the Rare breed

An Awe Inspiring Premium 3BHK Gated Community
**@ JUBILEE HILLS**

80 Units only | 1.5 Acre
G+20 Floors | 3299 - 4000 Sq. Ft

LE GRANDIOSE

90109 62255



Office address : # 8-2-332/8/A, Road No. 3, Banjara Hills, Hyderabad - 500 034
www.adityahomes.com

**040-23558673**

# మీరా మాకు చెప్పేది...కాంగ్రెస్‌పై మోదీ ఘాటైన విమర్శ

లోకసభలో సమావేశాల్లో విపక్షాల తీరును ప్రధాని నరేంద్రమోదీ తప్పుబట్టారు. రాజ్యసభలో, లోక్‌సభలో ఆయన ప్రతిపక్షాల తీరును ముఖ్యంగా కాంగ్రెస్ వ్యవహారశైలిపై విరుచుకుపడ్డారు. దేశ ప్రజలను కాంగ్రెస్ వంచిస్తోందని ధ్వజమెత్తారు. గతంలో చేసిన పాపాలను శిక్ష అనుభవిస్తోందని విమర్శించారు. కొందరు ఎంపీల ప్రవర్తన బాధ కలిగిస్తోంద న్నారు. బీజేపీ తన పాలన ద్వారా ప్రజల నమ్మకాన్ని పొందిందని చెప్పుకొచ్చారు. ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలన అంతా శుద్ధ దండగ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో జనం డబ్బు మధ్యవర్తులు చేతుల్లోకి వెళ్లిందని ఆరోపించారు. గరీబీ హఠావో అనేది కాంగ్రెస్ నినాదం మాత్రమేనని ఆచరణకు నోచుకోలేదని మోదీ ఫైర్ అయ్యారు. వారు సమస్యలకు పైపూత మాత్రమే పూశార,ని తాము దీర్ఘకాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించామని పేర్కొన్నారు. విపక్షాలు విసిరే బురదలో కూడా కమలం వికసిస్తుందని వ్యాఖ్యానించారు. తాను రాజకీయ లబ్ధి కోసం ఆలోచించనని, తాము నిజమైన లౌకికవాదాన్ని అనుసరిస్తున్నా మని మోదీ అన్నారు. తాము వికాసాన్ని నమ్ముతాం, విపక్షాన్ని కాదని పేర్కొన్నారు. విపక్షాలను చూస్తుంటే జాలేస్తోందన్నారు.

అలాగే ప్రభుత్వాల కూల్చివేతలపై కాంగ్రెస్‌కు మోదీ కౌంటర్ ఇచ్చారు. ఇంధిరా గాంధీ 50 సార్లకుపైగా ఆర్టికల్ 356తో ప్రభుత్వాలను పడగొట్టారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలకులు ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఏంజీఆర్ వంటి దిగ్గజాల ప్రభుత్వాలను కాంగ్రెస్ అక్రమంగా పడగొట్టిందని విరుచుకుపడ్డారు. ఎన్టీఆర్ చికిత్స కోసం అమెరికా వెళ్తే ఆయన ప్రభుత్వాన్ని కూడా పడగొట్టారని విమర్శలు గుప్పించారు.

కాగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ మోదీ ఫుల్ స్వింగ్ లో ఉన్నారు. అదానీ అక్రమాలపై ప్రతిపక్షాలు గోల చేస్తుంటే కాంగ్రెస్ కుంభకోణాలపై డైవర్ట్ చేస్తూ మోదీ పవర్ ఫుల్ స్పీచ్ ను లోక్ సభలో ఇచ్చారు. రాజ్యసభలోను ఇచ్చారు.



పార్లమెంట్ లో ఈసారి అధికార బీజేపీ ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య వాడివేడి చర్చ సాగింది. మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకరి చరిత్రను మరొకరు తవ్వుతున్నారు. గౌతం అదానీ మోసాలపై హిండెన్ బర్గ్ నివేదికపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి దర్యాప్తు చేపట్టాలని ప్రతిపక్ష కాంగ్రెస్ డిమాండ్ చేస్తుండగా.. మోడీ మాత్రం కాంగ్రెస్ చేసిన తప్పులను బయటకు తీసే పనిలో పడ్డారు. రాజ్యసభలో మాట్లాడిన మోడీ లోక్ సభ కంటే తీవ్రత పెంచారు. కాంగ్రెస్ పై ఎదురుదాడి చేశారు. హిండెన్ బర్గ్ నివేదికపై దర్యాప్తు కోసం కాంగ్రెస్ పట్టుబట్టగా.. ఆపార్టీ గతంలో చేసిన తప్పులను ఎత్తి చూపే పనిలో పడ్డారు ప్రధాని. నెహ్రూ ఇందిరాగాంధీ ప్రభుత్వాల గురించి ఆయన మాట్లాడారు. తాము బీజేపీయేతర ప్రభుత్వాలను కూల్చామంటున్న కాంగ్రెస్ ఆ పార్టీ చరిత్రలో ఎన్ని ప్రభుత్వాలను కూల్చిందో లెక్కలు వేయాలని మోడీ విమర్శించారు. తమిళనాడులో ఎంజీ రామచంద్రన్ కరుణానిధి ప్రభుత్వాలను కాంగ్రెస్ నేతలు కూల్చారని.. మహారాష్ట్రలో శరద్ పవార్ ప్రభుత్వాన్ని కూల్చారని ధ్వజమెత్తారు. కేరళలో కమ్యూనిస్టుల సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైతే పండిట్ నెహ్రూ దాన్ని పడగొట్టారని అన్నారు. ఈ క్రమంలో ఆయన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ సీఎం ఎన్టీఆర్ పేరును తన ప్రసంగంలో ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీఆర్.. చికిత్స కోసం విదేశాలకు వెళ్లిన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆయనను గద్దె దించే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. నాదెండ్ల భాస్కర్ రావు ఉదంతాన్ని పరోక్షంగా ప్రధాని మోడీ గుర్తు చేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను 90 సార్లు కాంగ్రెస్ కూల్చిందని.. ఇందిరాగాంధీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని..ఇన్ని లోపాలున్న కాంగ్రెస్ పార్టీ ఇవాళ

# చాట్ జీపీటీకి పోటీగా గూగుల్ బార్డ్

ఆన్‌లైన్ సెర్చ్ ఇంజన్‌గా గూగుల్ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నది. తాజాగా చాట్‌జీపీటీ రూపంలో ప్రధానమైన పోటీ ఎదురౌతున్నది. దీన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. చాట్‌జీపీటీతో కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో మైక్రోసాఫ్ట్ యుద్ధానికి తెరతీసింది. దీన్ని అంతే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గూగుల్ కూడా పూర్తి స్థాయిలో సన్నహాలు చేస్తోంది. గూగుల్ బార్డ్ పేరుతో ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ను సిద్ధం చేస్తోంది.ప్రస్తుతం బార్డ్‌ను విశ్వసనీయ టెస్టర్లకు మాత్రమే అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఓ బ్లాగ్ పోస్ట్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. ప్రయోగాత్మకంగా పరీక్షించిన తరువాత ఈ ఏడాదిలోనే దీన్ని విస్తృతస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు. క్లిష్టమైన అంతరిక్ష ఆవిష్కరణలను చిన్న పిల్లలకు కూడా బార్డ్ చాలా సులభంగా అర్థమయ్యేలా వివరిస్తుందని గూగుల్ పేర్కొంది. విందు ఏర్పాటుకు కావాల్సిన చిట్కాలను సైతం బార్డ్ అందించగలుగుతుందని పేర్కొంది. సృజనాత్మకత, ఉత్సుకతకు బార్డ్ ఓ వేదికగా మారుతుందని సుందర్ పిచాయ్ తెలిపారు. చాట్‌జీపీటీ ఓపెన్‌ఏఐ అనేక కృత్రిమ మేధను మైక్రోసాఫ్ట్ రూపొందించింది. ఓపెన్‌ఏఐలో మైక్రోసాఫ్ట్ 2019లోనే 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఇటీవల మరిన్ని నిధులను ఓపెన్‌ఏఐకి అందించనున్నట్లు ప్రకటించింది. దీంతో గూగుల్ అప్రమత్తమైంది. బార్డ్‌కు సంబంధించిన ప్రకటన చేసింది. గూగుల్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ)పై పని చేస్తున్న ఇంజినీర్లను అప్రమత్తం చేసింది. చాట్‌జీపీటీకి పోటీ ఇచ్చేలా బార్డ్‌ను అభివృద్ధి చేయాలని సూచించింది. అట్లాస్ ప్రాజెక్ట్ పేరుతో గూగుల్ ఈ బార్డ్‌ను తీర్చిదిద్దుతున్నది. బార్డ్ అనేది చాట్‌జీపీటీ తరహాలోనే కృత్రిమ మేధ ఆధారిత ప్రయోగాత్మక సంభాషణా సేవ. దీన్ని లాంగ్వేజ్ మోడల్ ఫర్ డైలాగ్ అప్లికేషన్ అప్లికేషన్ ఆధారంగా రూపొందించారు. యూజర్లు అడిగిన ప్రశ్నలకు అంతర్జాలం నుంచి తాజా, నాణ్యతతో కూడిన సమాచారాన్ని అందిస్తుంది.



# తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్.. ప్రగతి పథంలో రాష్ట్రం



రాష్ట్ర బడ్జెట్ 2023-24ను శాసనసభలో శ్రీ హరీష్ రావు శాసన మండలిలో శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. అంతకుముందు బడ్జెట్ ప్రతులను శాసనసభ ప్రాంగణంలోని సీఎం ఛాంబర్ లో సీఎం శ్రీ కె. చంద్రశేఖర్ రావుకు మంత్రులు, ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ శ్రీ రామకృష్ణ రావు అందజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 2,90,396 కోట్లతో తెలంగాణ వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి

**వైద్య ప్రగతి**

దేశంలో అత్యుత్తమ వైద్యసేవలందిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ గొప్ప ప్రగతిని సాధించింది. మారుమూల ప్రాంతాలకు వైద్య విద్యను, వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ప్రభుత్వం స్థాపించనున్నది.

**పట్టణ ప్రగతి**


రోజురోజుకూ పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించడంపై తెలంగాణ ప్రభుత్వం విశేషంగా దృష్టి సారించింది. 'పట్టణ ప్రగతి' ద్వారా పట్టణాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం మరియు మెరుగైన పౌర సేవలు అందిస్తున్నది.

**పల్లె ప్రగతి**

పల్లె ప్రగతి' గ్రామాలను సకల మౌలిక వసతులు, పరిశుభ్రత, పచ్చదనంతో కళకళలాడేలా చేస్తున్నది. గ్రామీణ పారిశుద్ధ్య నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కావాల్సిన సాధనాలన్నింటినీ సమకూర్చింది. దీంతో రాష్ట్రంలోని 12,769 పల్లెలు అద్భుత ప్రగతిని సాధించాయి.

**రైతు ప్రగతి**

రైతన్నలకు చార్జీలు లేకుండా కరెంటు, పన్నులు లేకుండా



సాగునీటిని అందిస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల నేడు దేశ వ్యవసాయ వృద్ధిరేటు కంటే తెలంగాణ వ్యవసాయ వృద్ధి రేటు దాదాపు రెండు రెట్లు అధికంగా ఉంది.

**విద్యా ప్రగతి**

తెలంగాణలో విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. పాఠశాల విద్యతో మొదలుకొని విశ్వవిద్యాలయాల స్థాయి వరకు పటిష్టమైన అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నది.

# భాగ్యనగరంలో మళ్లీ డబుల్ డెక్కర్ బస్సుల సందడి

హైదరాబాద్ నగరంలో డబుల్ డెక్కర్ బస్ లు మళ్లీ ప్రారంభమయ్యాయి. గతంలో ఓ నెటిజన్ మంత్రి కేటీఆర్‌కు ట్వీట్ చేస్తూ హైదరాబాద్‌లో డబుల్ డెక్కర్ బస్సులను ప్రవేశపెట్టాలని కోరగా కేటీఆర్ స్పందిస్తూ త్వరలోనే తీసుకొస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇచ్చిన మాట మేరకు ఎట్టకేలకు నగరంలో డబుల్ డెక్కర్ బస్సులను తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే మూడు ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులను మంత్రి కేటీఆర్, .సీఎస్ శాంతి కుమారితో కలసి ఇటీవల ప్రారంభించారు. ప్రస్తుతం మూడు బస్సులను ప్రారంభించగా.. త్వరలోనే దీనిని 20కి పెంచాలని హెచ్ఎండీఏ నిర్ణయం తీసుకుంది. ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు ధర రూ.2.16కోట్లు. బస్సుల్లో డ్రైవర్‌తో పాటు 65 మంది ప్రయాణికులు కూర్చునేలా సీటింగ్ సామర్థ్యం ఉంది. బస్సు ఒకసారి చార్జింగ్ చేస్తే 150 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ నెల 11న ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, ప్యారడైజ్, నిజాంకాలేజీ ప్రాంతాల్లో తిరుగనున్నాయి. ఈ





కార్యక్రమంలో ఎం ఐ ఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్, ఎంపీ రంజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ పాల్గొన్నారు. ఈ నెల 11న హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న ఫార్ములా ఇ-ప్రిక్స్ నేపథ్యంలో ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, ప్యారడైజ్, నిజాం కాలేజీ ప్రాంతాల్లో ఈ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఫిబ్రవరి 11 తర్వాత పర్యాటక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ బస్సులను హెరిటేజ్ సర్క్యూట్‌లో ఉపయోగించాలని ప్రభుత్వం భావిస్తుంది. మొత్తం 6 ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల కోసం హెచ్ఎండీఏ ఆర్డర్ ఇవ్వగా ప్రస్తుతం 3 బస్సులు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో మిగిలిన 3 బస్సులు కూడా అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.



# ఉత్సాహంగా రేవంత్ రెడ్డి 'యాత్ర'.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్ర కొనసాగుతోంది. హథ్ సే హథ్ పాదయాత్రలో మేడారం వనదేవతల సన్నిధి నుంచి రేవంత్ 'యాత్ర' ప్రారంభమైంది. గతంలో వైఎస్సార్ ఏ విధంగా ప్రజలని ఆకట్టుకునేలా పాదయాత్ర చేశారో అదే తరహాలో రేవంత్ యాత్ర కొనసాగుతోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో మూడవ రోజున టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు ఆయనకు మహబూబాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డితో పాటు అడుగులో అడుగు వేస్తూ పాదయాత్రలో కదిలారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను రేవంత్ రెడ్డికి మొరపెట్టుకున్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పాలన అందిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలు తీరుస్తామని భరోసా ఇచ్చారు.

# ఏపీ రాజధానిపై కేంద్రం క్లారిటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై కేంద్రం మరోసారి క్లారిటీనిచ్చింది. అమరావతి విభజన చట్టం ప్రకారమే ఏర్పాటైందని కేంద్రం తెలిపింది. మూడు రాజధానులపై జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించలేదని తెలిపింది. అమరావతే రాజధానిగా 2015లోనే నిర్ణయించినట్లు తెలియజేసింది. అమరావతి రాజధానిగా ఏపీ ప్రభుత్వం 2015లోనే నోటిఫై చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం క్లారిటీ నిచ్చింది. ఏపీ రాజధాని అంశం ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున మాట్లాడటం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని కేంద్రం తెలిపింది. రాజ్యసభలో ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ ఈ మేరకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.








# వైజాగ్‌లో ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైజాగ్‌కు ఇస్తున్న ప్రాధాన్యం నేపథ్యంలో అక్కడ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భావించడం అందరినీ ఆకర్షిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలన్నీ హైదరా?బాద్ లోని రిజర్వ్ బ్యాంక్ కార్యాలయం నుంచే కొనసాగించింది. రాష్ట్ర విభజన అనంతరం కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు సంబంధించిన లావాదేవీలన్నీ అక్కడి నుంచే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే సమావేశాలకు హైదరాబాద్ నుంచే అధికారులు విజయవాడకు వస్తున్నారు. దీనివల్ల పరిపాలన సౌలభ్యం కష్టసాధ్యమవుతుందని రాష్ట్రంలోనే ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆర్‌బీఐ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలో విశాఖలో ఆర్‌బీఐ బృందం ఇటీవల పర్యటించింది. జిల్లా అధికారులతో చర్చించి పలు భవనాలను పరిశీలించింది. 500 మంది ఉద్యోగులతో ప్రాంతీయ కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు వేగవంతం చేసింది. ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు దాదాపు 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న భవనం అవసరమని ఆర్‌బీఐ భావిస్తోంది. తాము అనుకున్న విధంగా భవనం లభిస్తే నెల వ్యవధిలోపే కార్యకలాపాలు ప్రారంభిస్తామని ఆర్‌బీఐ అధికారులు ప్రభుత్వానికి తెలిపారు.

# ఎన్నికల వేళ జగన్ పల్లె నిద్రకు ఏర్పాట్లు



ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సరికొత్త వ్యూహాలతో ఎప్పటికప్పుడు ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ దూకుడు పెంచుతున్నారు. 2019 ఎన్నికల్లో రికార్డు స్థాయిలో విజయం సొంతంచేసుకున్న జగన్ వచ్చే ఎన్నికల్లో కూడా మరో సంచలన విజయాన్ని సొంతం చేసుకోవాలని వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ప్రతి ఎమ్మెల్యేను గడప గడపకు వెళ్లమని ఇప్పటికే ఆదేశాలిచ్చారు. గత ఏడాది మే 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతి రెండు నెలలకు ఒకసారి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సీఎం జగన్ వర్క్ షాపును నిర్వహించి ఎమ్మెల్యేల పనితీరును వివరిస్తూ వస్తున్నారు. నిరంతరం ఎమ్మెల్యేలను ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వారితోపాటు సీఎం జగన్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని, అందుకోసమే ప్రత్యేకంగా బస్సు యాత్ర పల్లె నిద్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించబోతున్నారు.

నవరత్నాలతో రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ ఒరవడిని సృష్టిస్తున్న సీఎం జగన్ తాజాగా మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈనెల 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతి ఇంటికీ 'మానమ్మకం నువ్వే జగనన్న' అనే స్టిక్కర్‌ను అంటించనున్నారు. సచివాలయ వాలంటీర్లకు ఆ బాధ్యతలను అప్పగించబోతున్నారు. వారితోపాటు గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు కూడా ఆ కార్యక్రమంలో భాగస్వామ్యులు చేయాలని యోచిస్తున్నారు.




**ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ విక్టోరియా ఆధ్వర్యంలో మెల్ బోర్న్ లో యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం**

## మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:12 February : 2023 Issue: 9

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# టిటిఎ అధ్యక్షుడిగా వంశీరెడ్డి బాధ్యతల స్వీకరణ

## లాస్‌వెగాస్‌లో బాధ్యతలు చేపట్టిన టిటిఎ కొత్త టీమ్, అధ్యక్షుడు వంశీరెడ్డి.. కొత్త కార్యవర్గం ఎన్నిక



తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్(టిటిఎ) నూతన అధ్యక్షుడిగా వంశీరెడ్డి కంచరకంట్ల ఎన్నికయ్యారు. మహానగరం లాస్‌వెగాస్ వేదికగా జరిగిన టీటీఏ బోర్డ్ మీటింగ్ లో ఆయనతో పాటు ఎన్నికైన 29 మంది బోర్డ్ సభ్యులతో అడ్వైజరీ చైర్ పర్సన్ డాక్టర్ హరనాథ్ రెడ్డి పోలిచెర్ల ప్రమాణ స్వీకారంచేయించారు. వంశీరెడ్డి మాట్లాడుతూ.. సంస్థ అభ్యున్నతి కోసం తన శాయశక్తులా ప్రయత్నిస్తానని, తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అందరి నమ్మకాన్ని నిలబెట్టేలా సేవ చేస్తానన్నారు. తనను నమ్మి ఇంతటి బాధ్యతను అప్పగించిన సంస్థ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. వ్యవస్థాపకుడు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి తొలి ప్రసంగంతో ఈ సమావేశం ప్రారంభమైంది. మల్లారెడ్డి మాట్లాడుతూ.. మునుపటి అధ్యక్షుడు డాక్టర్ మోహన్ రెడ్డిని ఎంతగానో ప్రశంసించారు. టీటీఏ అభ్యున్నతి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని, ముఖ్యంగా న్యూజెర్సీలో జరిగిన టీటీఏ మెగా కన్వెన్షన్-2022ని అద్భుతంగా నిర్వహించారని కొనియాడారు. అనంతరం టీటీఏ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్ డాక్టర్ విజయ్‌పాల్ రెడ్డి మాట్లాడుతూ.. టీటీఏ సంస్థ అద్భుతంగా పనిచేస్తోందని, సంస్థలోని ప్రతి ఒక్కరూ అందిస్తున్న సేవలకు ధన్యవాదాలని చెప్పుకొచ్చారు.

ఇక ఎన్నిక అనంతరం జరిగిన బోర్డ్ మీటింగ్‌లో యూఎస్ కాంగ్రెస్ నేత ఆర్ఓ ఖన్నా చేతుల మీదుగా యూఎస్ ప్రెసిడెన్షియల్ అవార్డ్ ప్రదానోత్సవం జరిగింది. శ్రీనివాస్ మనాప్రగడ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ హరనాథ్ పోలిచెర్ల, శ్రీనివాస్ మనాప్రగడ, డాక్టర్ విజయపాల రెడ్డి, మోహన్ రెడ్డి పాటలోళ్ల, భరత్ రెడ్డి మాదాది, రామ వనమ్‌లకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డ్‌తో ఖన్నా సత్కరించారు. అలాగే వంశీరెడ్డి కంచరకంట్లకు ప్రెసిడెంట్స్ గోల్డ్ అవార్డ్, సురేశ్ రెడ్డికి సిల్వర్ అవార్డ్, దివాకర్ జంధ్యంకు బ్రాంజ్ అవార్డ్ అందించి అభినందించారు.

### కొత్త కార్యవర్గం

ప్రెసిడెంట్ – వంశీ రెడ్డి కంచరకుంట్ల
ఎలక్టెడ్ ప్రెసిడెంట్‌గా నవీన్ మల్లిపెద్ది
ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ నరసింహా రెడ్డి దొంతిరెడ్డి
జనరల్ సెక్రటరీగా కవితా రెడ్డి
ట్రెజరర్‌గా సాహోధర్ పెద్దిరెడ్డి
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా దివాకర్ జంధ్యం
జాయింట్ సెక్రటరీగా శివారెడ్డి కోళ్ల
జాయింట్ ట్రెజరర్‌గా మనోహర్ బొద్కె
నేషన్ కోఆర్డినేటర్‌గా ప్రదీప్ మెట్టు
ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రసాద్ కునారుపు
మీడియా అండ్ కమ్యూనికేషన్ డైరెక్టర్‌గా నిషాంత్ సిరికొండ
మెంబర్‌షిప్ డైరెక్టర్‌గా అమిత్ రెడ్డి సూరకంటి
ఫైనాన్షియల్ అడ్వైజర్‌గా పవన్ రావ
సేవా డేస్ కోఆర్డినేటర్‌గా గంగాధర్ వుప్పళ్ల
విమెన్ కమిటీ అడ్వైజర్‌గా స్వాతి చెన్నూరి
ఎథిక్స్ కమిటీ కోఆర్డినేటర్‌గా గణేశ్ వీరమనేని
తదితరులు ఎన్నికయ్యారు.

# 7 వ అమెరికా తెలుగు సంబరాలకు శరవేగంగా సన్నాహాలు

## సంబరాల వెబ్‌సైట్ ప్రారంభించిన నాట్స్




అమెరికాలో ప్రతి రెండేళ్లకు ఒక్కసారి అంగరంగ వైభవంగా నిర్వహించే అమెరికా తెలుగు సంబరాలకు నాట్స్ శరవేగంగా ఏర్పాట్లు చేస్తుంది. నాట్స్ అమెరికా తెలుగు సంబరాల కోసం ప్రత్యేకంగా ఓ వెబ్ సైట్‌ను నాట్స్ టీం ప్రారంభించింది. దీని ద్వారా సంబరాలకు హాజరయ్యే వారు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. అలాగే ఈ సంబరాలకు విచ్చేసే తెలుగు అతిరథ మహారథుల గురించి ఈ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు. పద్మ భూషణ్ గాన కోకిల పి. సుశీల, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ప్రముఖ సంగీత దర్శకులు థమన్, మణిశర్మ, ఇలిజియం బ్యాండ్ తో పాటు ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి, సినీ గేయ రచయిత జొన్నవిత్తుల, సహజనటి జయసుధ, సాయి కుమార్, జగపతిబాబు, ఆలీ ఇలా ఎందరో సినీ స్టార్లు, కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో పాల్గొననున్నారు. సంబరాలకు వచ్చే అతిథులపై ఇప్పటికే దాదాపు స్పష్టత వచ్చిందని సంబరాల కమిటీ సమావేశంలో కమిటీ ఛైర్మన్ శ్రీధర్ అప్పసాని తెలిపారు.. సంబరాల్లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలపై కూడా సంబరాల కమిటీ చర్చించింది. సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు తయారుచేసింది. నాట్స్ బోర్డ్ ఛైర్ విమెన్ అరుణగంటి సంబరాల్లో మహిళలకు సంబంధించిన కార్యక్రమాలపై చేయాల్సిన కృషిని వివరించారు. నాట్స్ ముఖ్య నాయకులు, తెలుగు సంబరాల కమిటీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సంబరాలకు వేసిన కమిటీలు ఇప్పటి వరకు తమ అప్పగించిన బాధ్యతల్లో జరిగిన పురోగతి ఈ సందర్భంగా వివరించాయి. మేలో నిర్వహించే నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు వేలాది మంది హాజరవుతారు కాబట్టి దానికి తగ్గట్టుగా చేయాల్సిన ఏర్పాట్లపై నాట్స్ సంబరాల టీం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. మార్చి 4 వ తేదీన భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కూడా నాట్స్ సహకారంతో నిర్వహించటంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది.

# ఆటాకు కొత్త టీమ్...అధ్యక్షురాలిగా మధు బొమ్మినేని

అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) నూతన అధ్యక్షురాలిగా మధు బొమ్మినేని బాధ్యతలు స్వీకరించారు. లాస్ వేగాస్ లోని ది మిరాగ్ లో ఇటీవల జరిగిన ఆటా బోర్డు మీటింగ్ లో ప్రస్తుత అధ్యక్షులు భువనేశ్ భూజల చేతుల మీదుగా మధు బొమ్మినేని నూతన అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ సమావేశానికి యూఎస్ లోని అన్ని ప్రాంతాల నుండి ఆటా డైరెక్టర్లు, సలహాదారులు, మాజీ అధ్యక్షులు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఇతర ప్రతినిధులు హాజరయ్యారు. నార్త్ కరోలినా ప్రాంతానికి చెందిన మధు బొమ్మినేని 2004 నుండి 'ఆటా' లో చురుగ్గా ఉండటంతో పాటు, ఆటా సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వంటి అనేక పదవుల్లో సేవలందించారు.

అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మధు బొమ్మినేని మాట్లాడుతూ, భవిష్యత్ లక్ష్యాలు, ఆటా రోడ్ మ్యాప్ వివరాలను పంచుకున్నారు. ఆటా సభ్యులంతా నిబద్ధత, ఐక్యత, బాధ్యతతో సమాజసేవలో ముందుండాలని తెలిపారు. అక్షరాస్యత, సాంస్కృతిక, విద్యా, సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించాలనే ప్రాథమిక లక్ష్యాలకు ఆటా కట్టుబడి ఉంటుందన్నారు. యువతరాన్ని భాగస్వామ్యం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మధు బొమ్మినేని తెలిపారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సాహించడం, ఆటా కార్యకలాపాలు మరింత విస్తరించడంపైనా ప్రత్యేక దృష్టి సారిస్తామని మధు బొమ్మినేని తెలిపారు. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడం, సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యాన్ని పెంచడం, %ూూూ రాజుూూ% అవసరమైన వనరులతో మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి వీలు కల్పించడం, విద్యార్థి సేవలతో పాటు, సమాచార మరియు ఆరోగ్య సేవల కార్యక్రమాలకు తన పదవీ కాలంలో మరింత ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా 'ఆటా'కు సేవలందించిన అధ్యక్షులు భువనేశ్ భూజాల మరియు సభ్యులను మధు బొమ్మినేని అభినందించారు.



2023 జనవరిలో ఆటాలోని 16 బోర్డ్ ఆఫ్ ట్రస్టీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన సభ్యులు నాలుగేండ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. అనిల్ బొద్దిరెడ్డి, సన్నీరెడ్డి, కిరణ్ పాశం, కిషోర్ గూడూరు, మహీదర్ ముస్కుల, నర్సిరెడ్డి గడ్డికొప్పుల, రామకృష్ణా రెడ్డి అల, రాజు కక్కెర్ల, సాయి సుధిని, శ్రీకాంత్ గుడిపాటి, నర్సింహారెడ్డి ధ్యాసాని, రఘువీర్ మరిపెద్ది, సాయినాథ్ బోయపల్లి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ దర్గుల, వినోద్ కోడూరు బోర్డ్ ఆఫ్ ట్రస్టీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆటా బోర్డు ఏకగ్రీవంగా జయంత్ చల్లాను కాబోయే ప్రెసిడెంట్‌గా ఎన్నుకుంది

ఆటా బోర్డు 2023 మరియు 2024 టర్మ్ కి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి అల (కార్యదర్శి), సతీష్ రెడ్డి (కోశాధికారి), తిరుపతిరెడ్డి యర్రంరెడ్డి (జాయింట్ సెక్రటరీ), రవీందర్ గూడూరు (జాయింట్ ట్రెజరర్) మరియు హరి ప్రసాద్ రెడ్డి లింగాల (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్) గా ఎన్నికయ్యారు.




# డల్లాస్‌లో ఘనంగా సంబరాల కిక్ ఆఫ్ ఈవెంట్ నాట్స్ ప్రెసిడెంట్ బాపు నూతికి సన్మానం

డల్లాస్ నాట్స్ చాప్టర్ నిర్వహించిన 7 అమెరికా తెలుగు సంబరాలు కిక్ ఆఫ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు దాదాపు 350 పైగా పాల్గొన్నారు. తెలుగు ఆట పాటలతో కిక్ ఆఫ్ ఈవెంట్‌లో పాల్గొన్న వారికి మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ ఈవెంట్‌లోనే డల్లాస్ నాట్స్ విభాగం నాట్స్ ప్రెసిడెంట్ బాపు నూతిని నాట్స్ నాయకులు సన్మానించారు. నాట్స్ ప్రెసిడెంట్‌గా బాపు నూతి చేస్తున్న సేవలను సేవలను కొనియాడారు. డల్లాస్ చాప్టర్ కోఆర్డినేటర్స్ సత్య శ్రీరామేనని, రవి తాండ్ర, డల్లాస్ చాప్టర్ టీం సేవలను నాట్స్ జాతీయ నాయకులు ప్రశంసించారు. నాట్స్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ రాజేంద్ర మాదాల కొత్తగా ఎన్నోకోబడిన జాతీయ కార్య నిర్వాహక కమిటీ సభ్యులని వేదిక మీదకి ఆహ్వానించి అందరికి పరిచయం చేశారు.

ఏడు నెలల క్రితం తను నాట్స్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టిన నుంచి అటు భారతదేశం ఇటు అమెరికాలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు మొదలు పెట్టి వాటిని కొనసాగిస్తున్నామని నాట్స్ ప్రెసిడెంట్ బాపు నూతి తెలిపారు. ముఖ్యంగా ఇండియా లో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, వైద్య మరియు కంటి శిబిరాలు, చెరువుల తవ్వకాలు, గ్రామాభివృద్ధి పనులు ఇలా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి వాటిని కొనసాగిస్తు మన్నారు. అమెరికాలో ఇప్పటికే నాట్స్ చేస్తున్న సేవలను కొనసాగిస్తూనే నాట్స్ కొత్తగా చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. ఆరోగ్యానికి మరింత ప్రాధాన్యతనిస్తూ నాట్స్ ఉచిత యోగా శిక్షణ శిబిరాలు, విద్యార్థులకు సాఫ్ట్ వేర్ శిక్షణ తరగతులు, సినిమా స్క్రిప్ట్ రైటింగ్ వర్క్‌షాప్, తెలుగు పద్య రచన, సాహిత్య సదస్సులు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇంకా నాట్స్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపడుతున్నామని బాపు నూతి తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో అందరి సహకారంతో నాట్స్ ను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. చివరిగా ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన డల్లాస్ నాట్స్ టీమ్ ని, ఇలాంటి సేవలకు,కార్యక్రమాలకు సహాయ, సహకారాలను అందిస్తున్న దాతలందరిని, మీడియా పార్టనర్స్ ని ప్రశంసించారు.



ఈ కార్యక్రమానికి విచ్చేసిన సోదర సంస్థలకు ధన్యవాదాలు తెలియజేసారు. ముఖ్యంగా నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు జరుగుతున్న ఏర్పాట్లను బాపు నూతి వివరించారు. మే 26-28 వ తేదీలలో న్యూ జెర్సీ కన్వెన్షన్ & ఎక్స్ పొజిషన్ సెంటర్ లో అంగరంగ వైభవంగా జరపనున్న మన తెలుగు పండగలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. తెలుగు నేల నుంచి అతిరథ మహారథులు, సినీ ప్రముఖుల ఈ సంబరాలకు వస్తున్నారని బాపు నూతి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన తెలుగువారందరిని ఈ సంబరాలకు ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తానా, ఆటా, నాటా, టాటా, ఏటీఏస్ ఐఎన్‌టీ, టాంటెక్స్, టీడీఎఫ్, టీప్యాడ్, ఐటీ సర్వ్, డేటా, సిలికానాంధ్ర మనబడి, కళావాహిని సంస్థల ప్రతినిధులు నాట్స్ ప్రెసిడెంట్‌గా బాపు నూతి చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే భవిష్యత్తు కార్యక్రమాలను తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# అమెరికాలో వైభవంగా జరిగిన సంక్రాంతి సంబరాలు













**బే ఏరియాలో...**

బే ఏరియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 28వ తేదీన ఐసిసి, మిల్‌పిటాస్‌లో జరిగిన సంక్రాంతి వేడుకలు సంప్రదాయంగా వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి 1000 మందికి పైగా అతిథులు హాజరయ్యారు. వేడుకలు జరిగిన ఆడిటోరియం ప్రాంగణమంతా సంక్రాంతి వైభవాన్ని తలపించేలా అలంకరణలు చేశారు. ప్రధాన వేదికపై మల్టీకలర్ బ్యాక్‌డ్రాప్‌లు మరియు రంగురంగుల గాలిపటాలు ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు. ప్రేక్షకులు, ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు, ఇతరులు, బాటా వాలంటీర్లు సంప్రదాయ దుస్తులతో హాజరై కార్యక్రమానికి తెలుగు సొగసును కలిగించారు.

బాటా కరవొకె బృందం ఆధ్వర్యంలో జరిగిన 'పాటల పల్లకి'తో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బృందంలోని గాయకులు తమ మధురమైన గొంతుతో సూపర్ హిట్ పాటలను పాడి అందరినీ ఆనందపరిచారు. తానా, బాటా చిన్నారులకు తెలుగు భాషను నేర్పించేందుకు ఏర్పాటు చేసిన 'పాఠశాల' విద్యార్థులు ప్రదర్శించిన నాటకం, ఇతర కార్యక్రమాలు అలరించాయి. పిల్లలు తెలుగు భాషను నేర్చుకుని ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొనడం, వారి తెలుగు భాషా ప్రతిభ అందరినీ ఆశ్చర్యపరిచింది. పెద్దలకు (సూపర్ చెఫ్), పిల్లలకు (లిటిల్ చెఫ్), రంగురంగుల రంగవల్లి పోటీలు, కళాపోటీలు, వ్యాసరచన పోటీలను




కూడా ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించారు. సాయంత్రం 5:00 గంటలకు సంప్రదాయంలో భాగంగా పిల్లలకు "భోగిపళ్ళు" పోసే కార్యక్రమం జరిగింది. తల్లిదండ్రులు, అమ్మమ్మలు, నాన్నయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలపై భోగిపళ్ళను పోసి ఆశీర్వదించారు. వసుదైవ కుటుంబం అంటే ఇదేనన్నట్లుగా పిల్లలు, పెద్దలు అంతా ఒకే వేదికపై కనువిందు చేశారు. రంగురంగుల సంప్రదాయ చీరలు ధరించిన మహిళలందరితో "గొబ్బెమ్మల" నృత్యం కూడా జరిగింది.

ఈ వేడుకల్లోనే అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్ (ఎఐఎ) భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ఎన్నికైన ప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా అంబాసిడర్ డాక్టర్ టీవీ నాగేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మట్ మహన్ (మేయర్ శాన్ హొసే), మోంటానో (మేయర్ మిల్పిటాస్), అలెక్స్ లీ (అసెంబ్లీ సభ్యుడు)తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు ఎఐఎ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకలకు హాజరైన వారందరికీ సంక్రాంతి, భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను ప్రజాప్రతినిధులు, ఇతర అతిధులు తెలియజేశారు. ఈ వేడుకలను వైభవంగా ఏర్పాటు చేసిన బాటా నాయకులను, ఇతరులను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, గీతాలాపనలు అందరిలోనూ దేశభక్తిని పెంపొందింపజేశాయి.

శ్రీ సాయి సరయు కూచిపూడి పాఠశాల చిన్నారులు డ్యాన్స్ బ్యాలెట్ ప్రదర్శించారు. టాలీవుడ్ నుండి తాజా సూపర్ హిట్ పాటలను బాటా యువతీ యువకులు పాడి ఉత్సాహాన్ని తెచ్చారు. దీంతోపాటు చిన్నారులు, యువతీ యువకులు చేసిన హై ఎనర్జీ మరియు ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్‌లు అదరగొట్టాయి. "మిషన్ మంగళ సూత్రం" కామెడీ నాటకం, వినోదభరితమైన డైలాగ్‌లతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆన్-స్టేజ్ గేమ్ షో కూడా పెద్ద సంఖ్యలో వచ్చినవారు పాల్గొనడంతో హిట్ అయింది.




**జాక్సన్‌విల్ ప్రాంతంలో**

జాక్సన్‌విల్ తెలుగు సంఘం (తాజా) ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. జనవరి 21వ తేదీన తాజా అధ్యక్షుడు సురేష్ మిట్టపల్లి, వారి టీమ్ ఆధ్వర్యంలో జాక్సన్‌విల్‌లోని బొల్లెస్‌మిడిల్ స్కూల్ ఆడిటోరియంలో గ్రాండ్‌గా జరిగిన ఈ వేడుకలు అందరినీ అలరించాయి. తమ సొంత ఊరిలో వేడుకలను చేసుకుంటున్నామా అన్నట్లుగా మురిపించాయి. తెలుగుదనంతో ప్రదర్శించిన నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగు భాషను, సాంస్కృతిక వైభవాన్ని చాటాయి. వేడుకలను పురస్కరించుకుని ముగ్గుల పోటీ, సంప్రదాయ దుస్తుల పోటీలను కూడా నిర్వహించారు. రంగురంగుల అలంకరణలు, రుచికరమైన అల్పాహారం, స్వీట్లతో కూడిన రాత్రి భోజనం మరియు కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పద్మప్రియ కొల్లూరు, సమత దేవునూరి, వినయ యాద ఈవెంట్ డైరెక్టర్లుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మిట్టపల్లి తాజా ద్వారా కమ్యూనిటీకి నిర్వహించిన సేవా కార్యక్రమాలను తెలియజేశారు. తాజా ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలిచిన ఎగ్జిక్యూటివ్ టీమ్‌ను కూడా అభినందించారు. కమిటీ సభ్యులు, వాలంటీర్లు, గ్రేటర్ జాక్సన్‌విల్లే ప్రాంత తెలుగు భాష, సంగీతం నేర్చుకునే పిల్లలు, మనబడి, పాఠశాల, సఖా ఇతర సంగీత పాఠశాలలు, తాజా కుటుంబాల వారి ఉపాధ్యాయుల మద్దతుతో జరిగిన ఈ వేడుకలు అందరినీ అలరించేలా సాగినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ 2023




సంక్రాంతి ఈవెంట్‌కు ఉదారంగా స్పాన్సర్‌షిప్ చేసినందుకు వాసవి గ్రూప్ యుఎస్ఎ, భవన్ సైబర్‌టెక్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రుచికమైన ఆహారాన్ని అందించినందుకు మసాలా ఇండియన్ క్యూసిన్ రెస్టారెంట్‌కు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. ఈ వేడుకలకు ఆడియో -వీడియో - అనిల్ యాద, రాజేష్ చందుపట్ల, తెరవెనుక - మల్లి సత్తి, నవీన్ మొదలి, శ్రీదేవి ముక్కోటి, దీప్తి పులగం, ఫైనాన్స్ - శ్రీధర్ కాండే, శేఖర్ రెడ్డి సింగల, కృష్ణ పులగం, ధీరజ్ పొట్టి, ఆపరేషన్స్ - , నారాయణ కసిరెడ్డి, భాస్కర్ పాకాల, సునీల్ చింతలపాణి, లక్ష్మీ నారాయణ లింగంగుంట, ప్రవీణ్ పూటూరి, ఆర్కే స్వర్ణ, సంపత్ నంబూరి, రవి సత్యవరపు, వెంకట్ రెడ్డి బచ్చన్న, వీడియో అండ్ ఫోటోగ్రఫీ - సత్యదీప్, జయ, సుమన్ సజ్జన, సంజీబ్ సింగ్, అలంకరణ -రంగోలి - శృతిక, నర్సన్న మాదాడి, రమ్య వలుస, వినీల, శ్రీకన్య సత్యవరపు, శ్యామల పొలాటి, గోమతి కండే, సుశీల దాలిబోయిన ఎంసీలుగా వ్యవహరించిన శ్రీధర్ దోగిపర్తి, పద్మ ప్రియ కొల్లూరు తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



**న్యూయార్క్‌లో...**

తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం (టిఎల్‌సిఎ) ఆధ్వర్యంలో జనవరి 21వ తేదీన ఫ్లషింగ్‌లోని హిందూ టెంపుల్‌లో జరిగిన సంక్రాంతి, రిపబ్లిక్ డే వేడుకలకు ఎంతోమంది హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, సినిమా పాటల విభావరి, ఫ్యాషన్ షో వంటి ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. రిపబ్లిక్ డే ను పురస్కరించుకుని పిల్లలతో కూడా దేశభక్తిని ప్రదర్శించే కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు గాలిపటాల పోటీలను నిర్వహించారు. అలాగే చిన్నారులకు సంప్రదాయాన్ని గుర్తుకు తెచ్చేలా బోగిపళ్ళు పోశారు. టిఎల్‌సిఎ కల్చరల్ చైర్ సుమంత్ రామ్‌సెట్టి ఆధ్వర్యంలో కో చైర్ కిరణ్ పర్వతాల, దివ్య దొమ్మరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సంప్రదాయాన్ని మురిపిస్తూ, సాంస్కృతిక వైభవాన్ని తెలియజేస్తూ, దేశభక్తిని చాటుతూ నిర్వహించిన ఈ వేడుకలు ఎంతోమందిని అలరించాయి. ఈ వేడుకల్లో హీరోయిన్ అషురెడ్డి, గాయని మూడుమూడి శృతిరంజని, గాయకుడు అరుణ్ కౌండిన్య ముసునూరి, కొరియోగ్రాఫర్ సత్యమాస్టర్ తదితరులు పాల్గొన్నారు. మద్దిపట్ల ఫౌండేషన్ వారు ర్యాఫుల్ బహుమతులను అందించారు.

సంక్రాంతి సంప్రదాయ వైభవాన్ని తెలియజేసేలా టిఎల్‌సిఎ వేడుకలను ఏర్పాటు చేశామని, అతిథులు, కళాకారులు, ఇతర ప్రముఖులకు, దాతల సహకారంతో జరిగే ఈ వేడుకలు చూసేందుకు వచ్చిన అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను అధ్యక్షుడు తెలియజేశారు. టిఎల్‌సిఎ చేస్తున్న కార్యక్రమాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పలువురు ప్రముఖులు టిఎల్‌సిఎ చేస్తున్న సేవా కార్యక్రమాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రశంసించారు.





## సింగపూర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు



సింగపూర్‌లో నివసిస్తున్న తెలుగు వారు సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు చేసుకున్నారు. భవిష్యత్ తరాలకు తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, విలువలు, పండుగల ప్రాశస్త్యం తెలియజేయడానికే ఈ సంబురాలు జరుపుకున్నట్లు కాకతీయ సాంస్కృతిక పరివారం తెలిపింది. శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పిల్లలు, పెద్దలు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంస్థ అధ్యక్షులు శ్రీ రాంబాబు పాతూరి మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు సాగే సంక్రాంతి పండుగ విశిష్టత, దాని సంప్రదాయాలను వెల్లడించారు. తమ సంస్థ స్థాపించిన మూడేండ్లయిందని తెలిపారు. ఇంత మంది తెలుగువారితో తమ సంస్థ జరుపుకుంటున్న రెండో అతిపెద్ద పండుగ అని తెలిపారు. ఇంత చక్కగా సంక్రాంతి సంబురాలు జరుపుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరుగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో చాలా మంది తెలుగువారు సన్నిహితులు అయ్యారన్నారు. విభిన్నమైన ఆటపాటలతో ఒకరితో మరొకరి పరిచయాలు పెరిగాయని అన్నారు. ఈ సంబురాలకు హాజరైన వారు సన్నిహితమయ్యేలా చక్కగా కార్యక్రమం రూపొందించారని పలువురు ప్రశంసించారు. 550 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## సిలికానాంధ్ర ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా సహసమర్పణలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మిల్పిటాస్ నగరంలో ఘనంగా జరిగాయి. 200 పైచిలుకు ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ మాతృభూమిపై వారికున్న ప్రేమాభిమానాలను చాటిచెప్పారు. డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి భవనంలో సిలికానాంధ్ర కార్యకర్తలు కిరణ్ సింహాద్రి, లలిత అయ్యగారి స్వాగత వచనాలతో, కుమారి ఈశా తనుగుల ప్రార్థనాగీతంతో సభ ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాన్సుల్ జనరల్ డాక్టర్ టీవీ నాగేంద్ర ప్రసాద్, అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ 74 ఏళ్ళ చరిత్రలో భారతదేశం సాధించిన పురోగతిని, భారత ప్రభుత్వం చేస్తున్న,చేయబోతున్న కార్యక్రమాలను సభికులకు వివరించారు. ముఖ్యంగా అనేక అమెరికా విశ్వవిద్యాలయాలు భారతదేశంలో తమ కోర్సులను ప్రవేశపెట్టడానికి ఉత్సుకత చూపిస్తున్నాయని అలానే భారతీయ విశ్వవిద్యాలయాలు కూడా అమెరికాలో తమ శాఖలను ప్రారంభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాంతీయంగా ఉన్న అనేక భారతీయ రాష్ట్రాల సంస్థలు, వారి సభ్యులు, వారి వారి భాషల్లో దేశభక్తి గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ విభిన్న భాషా, సంస్కృతుల సమాహారమై భిన్నత్వంలో ఏకత్వం చాటి చెప్పే భారతీయతను ప్రేక్షకులకు చవిచూపించారు. భారతి తమిళ సంఘం, మలయాళీ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, ప్రవాసి బెంగాలీ అసోసియేషన్, రాజస్థాన్ అలయన్స్ ఆఫ్ నార్త్ అమెరికా, ఉత్తరప్రదేశ్ మండల్ ఆఫ్ అమెరికా, తదితర సంస్థల సభ్యులు ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మిల్పిటాస్ నగర కౌన్సిల్ మెంబర్ సిలికానాంధ్ర విశ్వవిద్యాలయానికి నగర అడ్మినిస్ట్రేషన్ తరుపున అభినందన పత్రాన్ని అందజేశారు. రెండు గంటల పైన జరిగిన ఈ అందమైన సభ నిర్వాహకులు అతిధులకు ఏర్పాటుచేసిన విందు భోజన కార్యక్రమంతో ముగిసింది. సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ కూచిభొట్ల మాట్లాడుతూ భారతీయులు అమెరికాకు వలస రావడం మొదలై 100 సంవత్సరాలు పైబడుతున్నా ఇప్పటివరకు ఎవరూ సాహసించనిది, సిలికానాంధ్ర మాత్రమే సాధించినది, భారతీయ విలువలతో ఉన్నత విద్యను అధ్యయనం చేసే అవకాశం కల్పించే అమెరికా విశ్వవిద్యాలయ స్థాపన చెయ్యడమని అదే సిలికానాంధ్ర విశ్వవిద్యాలయమని సభికుల హర్షాతిరేకాల మధ్య తెలియజేశారు.







## తాల్ సంక్రాంతి సంబరాలు 2023

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఈస్ట్ లండన్ లో ఘనంగా నిర్వహించారు. లండన్ మరియు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 300 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో బొమ్మల కొలువు, భోగి పళ్ళు, రంగు రంగుల ముగ్గుల పోటీ, వంటల పోటీ, గాలి పటాల పోటీలను నిర్వహించారు. తాల్ సాంస్కృతిక కేంద్రం విద్యార్థుల వివిధ పాటలు, నృత్యాలతో అందరిని అలరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు అధిక సంఖ్యలో తమ తమ ఇళ్లలో తయారుచేసి తీసుకువచ్చిన సాంప్రదాయ వంటకాలతో ఈ సంబరాలకు విచ్చేసిన వారందరికీ విందు భోజనం ఏర్పాటు చేసారు. రెడ్ బ్రిడ్జ్ కౌన్సిల్ మేయర్ తావతురే జయరంజన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని తాల్ చేపడుతున్న సేవ మరియు సాంస్కృతిక కార్యక్రమాలని కొనియాడారు. అయిదు గంటలకు పైగా జరిగిన ఈ కార్యక్రమం లో చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తాల్ వైస్ చైర్మన్ రాజేష్ తోలేటి మాట్లాడుతూ, తాల్ చేపట్టే ప్రతీ కార్యక్రమంలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్న తల్లిదండ్రులు, తాల్ సభ్యులు మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ట్రస్టీ గిరిధర పుట్లూర్ తాల్ సాంస్కృతిక కేంద్రం (%ఙజజ%) నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల వివరాలు తెలిపారు. తాల్ సాంస్కృతిక కేంద్రాలలో తమ పిల్లలను చేర్పించి, భావి తరాలకి తెలుగు భాష మరియు సంస్కృతిని అందించేలా సహకరించాలని తెలుగు వారిని కోరారు. తాల్ సంక్రాంతి సంబరాలు విజయవంతముగా నిర్వహించడానికి సహకరించిన సబ్ కమీటీ సభ్యులు రాయ్ బొప్పన్న, విజయ్ బెలిదే, హిమబిందు, ఉమా గీర్వాణి, శ్రీదేవి అల్లెద్దుల, అనిల్ రెడ్డి, దివ్య రెడ్డి, సుజాత గాదంసేతి, హరిణి గెడ్డం, అశోక్ మాడిశెట్టి, ఇతర వాలంటీర్లు అందరికి కల్చరల్ ట్రస్టీ నవీన్ గాదంసేతి కృతజ్ఞతలు తెలిపారు. తాల్ ట్రస్టీ లు అనిల్ అనంతుల, కిషోర్ కస్తూరి, రవీందర్ రెడ్డి గుమ్మకొండ , అనిత నోముల కూడా ఇందులో పాల్గొన్నారు.











## యూకేలోని లండన్, కోవెంట్రీ నగరాల్లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు లండన్ నగరం లోని హౌన్స్లో పట్టణంలో NRI TDP UK అధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. NRI TDP UK ప్రెసిడెంట్ పోపూరి వేణు మాధవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి లోకేష్ కి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసారు.

కోవెంట్రీ నగరంలో యూకె టీడీపీ వైస్ ప్రెసిడెంట్ చక్రి మొవ్వా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు

జనవరి 27న ప్రారంభం అయిన 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ సంఘీభావంగా NRI TDP UK శ్రేణులు పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సభాకార్యక్రమం నిర్వహించబడింది. సభా ప్రాంగణం ' సైకో పోవాలి సైకిల్ రావాలి ' అనే నినాదంతో మార్మోగిపోయింది. ఈ కార్యక్రమం లో పలువురు ఎన్నారై టీడీపీ కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూరుకుపోయిన అంధకారం తొలగిపోయి అభివృద్ధి బాటలో నడవాలంటే బాబుగారు మళ్ళీ సీఎం అవ్వాలని ,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.



## ఖతార్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

ఖతార్‌లోని 'ఆంధ్ర కళా వేదిక', వెంకప్ప భాగవతుల అధ్యక్షతన సంక్రాంతి వేడుకలు వైభవంగా జరిగాయి. తెలుగు నేపథ్య గాయకులు ప్రవీణ్ కుమార్ కొప్పోలుకు తోడుగా సత్యభామ స్వాతి, ప్రముఖ జానపద గాయకురాలు శిరీష, అత్యంత ప్రజాదరణ పొందిన డాన్స్ షో 'ఢీ' ఫేమ్ డాన్స్ మాస్టర్ పండు, మాధురి తమ పాటలతో, ఆటలు మాటలతో ప్రేక్షకులను ఆద్యంతం ఓలలాడించి ఉర్రూతలూగించారు. ముఖ్య అతిధిగా ఖతార్లోని భారత రాయబార కార్యాలయం నుంచి విచ్చేసిన మొదటి కార్యదర్శి సచిన్ దినకర్ శంక్పాల్ మాట్లాడుతూ.. భాషా, కళా, సాంస్కృతిక, సేవా రంగాలలో చేస్తున్న కృషికి ఆంధ్ర కళా వేదిక కార్యవర్గ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వినోద్ నాయర్ ప్రెసిడెంట్, ఇండియన్ కమ్యూనిటీ బెనివలెంట్ ఫోరమ్, కృష్ణ కుమార్ ప్రధాన కార్యదర్శి, ఇండియన్ కల్చరల్ సెంటర్, మెడికల్ అసిస్టెన్స్ హెడ్ రజని మూర్తి, అఓవీ సలహామండలి చైర్మన్ సత్యనారాయణ, తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షులు శ్రీనివాస్ గద్దె, హరీష్ రెడ్డి ఇతర ప్రముఖులు, తెలుగు సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆనందించి వారి అభినందనలు తెలియజేసారు. ఆంధ్ర కళా వేదిక అధ్యక్షులు వెంకప్ప భాగవతుల మాట్లాడుతూ.. కార్యక్రమానికి సుమారు 1000 మందికి పైగా హాజరయ్యారని, సమయాభావాన్ని కూడా లెక్కచెయ్యకుండా ప్రేక్షకులు కార్యక్రమాన్ని పూర్తిగా ఆస్వాదించారు అని తెలిపారు. ఆంధ్ర కళావేదిక ప్రధాన కార్యదర్శి విక్రమ్ సుఖవాసి ముగింపు సందేశ ధన్యవాదాలు తో కార్యక్రమం వైభవోపేతంగా ముగిసింది.

# లోకేష్ పాదయాత్రలో ఎన్నారైలు

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర యువతలో పలువురు ఎన్నారైలు పాల్గొంటున్నారు. అమెరికాలో ఉంటున్న ఎన్నారై తెలుగుదేశం పార్టీ నాయకుడు సతీష్ వేమన లోకేష్ పాదయాత్రలో పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో నాణ్యమైన ఉన్నత విద్య లేకపోవడం, నిరుద్యోగం పెచ్చుమీరడం, మహిళలు, రైతుల సంక్షేమం ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర యువతలో మనోబలం నింపుతోందని, ప్రజలకు భవిష్యత్తుపై భరోసా కల్పిస్తోందని సతీష్ వేమన పేర్కొన్నారు. పాదయాత్రలో నడవడానికి గ్రామగ్రామాన అన్ని వర్గాల ప్రజలు పోటీపడుతున్నారన్నారు. పల్లెల్లో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న కష్టనష్టాలను లోకేష్ ప్రత్యక్షంగా పరిశీలించి రైతాంగానికి ధైర్యం చెబుతున్నారన్నారు.కులవృత్తుల వారు తమ గోడును లోకేష్ వద్ద మొరపెట్టుకోవడం చూస్తే తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారన్న విషయం స్పష్టమౌతోందన్నారు. ఇదే స్ఫూర్తితో 400 రోజుల యువగళం పాదయాత్ర విజయవంతమౌతుందని సతీష్ వేమన ఆకాంక్షించారు. అంతేకాకుండా 'యువగళం' పాదయాత్ర చేపడుతున్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు వైకుంఠనాథుని దివ్యాశీస్సులు మెండుగా ఉండగాలని సతీశ్ వేమన ఆకాంక్షించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం లోకేశ్‌కు శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఆయన బహూకరించారు.



# యూకేలో సంక్రాంతి సంబరాలు



యునైటెడ్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ గోదావరి జిల్లాకు చెందిన యుకే గోదారోళ్ళు సంక్రాంతి సంబరాలను లండన్‌లో వైభవంగా జరిపారు. చిన్న పిల్లలకు భోగి పళ్ళతో మొదలుకొని, గొబ్బిళ్ళు పాటలతో, స్వయంగా తామే వండి వడ్డించిన అరిటాకులో విందు భోజనం, తెలుగు సంస్కృతిని, గోదావరి వెటకారాన్ని, యాసని గుర్తు చేస్తూ ఆట పాటలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఆద్యంతం ఆసక్తికరంగా నిర్వహించడం స్థానికుల్ని సైతం అబ్బుర పరిచింది. గోదావరి ప్రాంత సాంప్రదాయ వంటకాలతో పసందైన విందుతో రుచులను ఆస్వాదించారు. వచ్చిన ఆడపడుచులు అందరినీ పసుపు కుంకాలతో ఆహ్వానించి, జీడ్లు, రేగి వడియాలు, ఒక సర్ప్రైజ్ స్వీట్ సారెగా ఇచ్చి సాగనంపారు. యూకేలోని సుమారు 1500 పైగా ఉభయ గోదావరి జిల్లాల ప్రజలే కాక, తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు సంక్రాంతి సంబరాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని నిర్వాహకులు తెలిపారు.

# మూగబోయిన శంకరాభరణం....

## కళాతపస్వి కె. విశ్వనాథ్ కన్నుమూత



కళాతపస్వి కె. విశ్వనాథ్ కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కె.విశ్వనాథ్ ఇటీవల అపోలో ఆస్పత్రితో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కె.విశ్వనాథ్ పట్ల సినీ పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. ఆయన మరణవార్త తెలిసి పలువురు సినీ ప్రముఖులు ఆయనకు సంతాపం తెలిపారు. 1930 ఫిబ్రవరి 19న గుంటూరు జిల్లా రేపల్లెలో కాశినాథుని విశ్వనాథ్ జన్మించారు. గుంటూరు హిందూ కాలేజీలో ఇంటర్మీడియట్ కంప్లీట్ చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో బీఎస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత వాహిని స్టూడియోస్‌లో సౌండ్ ఆర్టిస్టుగా సినీ కెరీర్‌ను మొదలుపెట్టారు. 1965లో వచ్చిన ఆత్మగౌరవం సినిమాతో ఇండస్ట్రీకి వచ్చిన కె.విశ్వనాథ్ ఎన్నో అద్భుతమైన చిత్రాలకు దర్శకత్వం వహించాడు. సిరిసిరిమువ్వ, శంకరాభరణం, సప్తపది, సాగరసంగమం, స్వాతిముత్యం, సిరివెన్నెల, శ్రుతిలయలు, స్వయంకృషి, స్వర్ణకమలం, సూత్రధారులు, స్వాతికిరణం వంటి ఎన్నో క్లాసికల్ చిత్రాలను ఆయన తెలుగు ప్రేక్షకులకు అందించారు. కేవలం దర్శకుడిగానే కాకుండా నటుడిగా కూడా తన సత్తాచాటాడు. శుభసంకల్పం సినిమాతో తొలిసారి వెండితెరపై కనిపించిన కె.విశ్వనాథ్.. వజ్రం, కలిసుందాంరా, నరసింహనాయుడు, సీమసింహం, నువ్వులేకనీను లేను, సంతోషం, లాహిరి లాహిరి లాహిరిలో, ఠాగూర్ వంటి పలు సినిమాల్లో మంచి పాత్రలతో మెప్పించారు. సినీరంగానికి ఆయన చేసిన కృషిగానూ ఎన్నో అవార్డులను కె.విశ్వనాథ్ అందుకున్నారు. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారం అందుకున్నాడు. కేంద్ర ప్రభత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. 2016లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు కూడా




# నాటి సత్యభామ జమున మృతి



తెలుగు చలన చిత్రరంగంలో తన నటనతో అందరినీ అలరించిన, సత్యభామ పాత్రతో మంచి ఇమేజ్ తెచ్చుకున్న అలనాటి సినీనటి జమున (86) మరణించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె.. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఇటీవల తుదిశ్వాస విడిచారు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో ఆమె నటించారు. 1936 ఆగస్టు 30న హంపీలో జమున జన్మించారు. ఆమె తండ్రి పేరు నిప్పణి శ్రీనివాసరావు, తల్లి కౌసల్యాదేవి. సినిమాల్లోకి రాక ముందు ఆమె పేరు జానాభాయి. జ్యోతిషుల సూచనతో ఆమె తల్లిదండ్రులు జమునగా పేరు మార్చారు. గుంటూరులోని దుగ్గిరాల బాలికల పాఠశాలలో ఆమె చదువుకున్నారు. తల్లి దగ్గరే గాత్ర సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. 'ఖిల్జీరాజుపతనం' నాటకంలోని ఓ పాత్రకు సీనియర్ నటుడు జగ్గయ్య ఆమెను ఎంపిక చేశారు. 'మా భూమి' నాటకం చూసి డాక్టర్ గరికిపాటి రాజారావు ఆమెకు మొదటి సినీ అవకాశాన్నిచ్చారు. అలా జమున మొదటిసారి 1952లో విడుదలైన 'పుట్టిల్లు' సినిమా కోసం పనిచేశారు. గడుసైన పాత్రలు, ముఖ్యంగా సత్యభామ పాత్రకు కేరాఫ్ అడ్రస్‌గా ఆమె నిలిచారు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీల్లో కొన్ని వందల చిత్రాల్లో ఆమె నటించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీ రంగారావు, కృష్ణ సహా పలువురు దిగ్గజ నటులతో ఆమె నటించి సినీ ప్రియులను అలరించారు. నటిగానే కాకుండా రాజకీయాల్లోనూ జమున రాణించారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున రాజమహేంద్రవరం నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నికయ్యారు. ఆమె మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ఇతరులు సంతాపం ప్రకటించారు.

# వాణీజయరాం గొంతు ఇక వినలేము...



ప్రముఖ నేపథ్య గాయని వాణీ జయరామ్ అనారోగ్యంతో చెన్నైలో తన స్వగృహంలో ఇటీవల కన్నుమూసారు. ఇటీవలె కేంద్రం ఆమెకు కేంద్రం మూడో అత్యున్నత పురస్కారమైన పద్మభూషణ్‌తో గౌరవించింది. ఆ అవార్డు స్వీకరించక ముందే.. వాణీ జయరామ్ కన్నుమూయడం విషాదకరం. ఆమె మృతిపై సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

అటు దక్షిణాది నాలుగు భాషలతో పాటు హిందీ భాషల్లో తన సుమధుర గానంతో వాణీ జయరామ్ ప్రేక్షకులను అలరించారు. ఉత్తమ గాయనీగా మూడు జాతీయ అవార్డులు అందుకున్నారు. తన గానమృతంతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన గాత్రం వాణీ జయరాం సొంతం. వాణీ జయరాం తెలుగుతో సహా దాదాపు 19 భాషల్లో పాటలు పాడారు. 1945 నవంబర్ 30న తమిళనాడులో వెల్లూరులో పుట్టిన వాణీజయరాం తల్లిద్వారా తెలుగు నేర్చుకున్నారు. తల్లిదండ్రులు ఆమెకు పెట్టిన పేరు 'కలైవాణి'. ఆరుగురు అక్కా చెల్లెలో ఆమె ఐదో సంతానం. తన ఎనిమిద ఏటనే సంగీత కచేరి నిర్వహించిన వాణీజయరాం. ముత్తస్వామి దీక్షితుల కీర్తనల ఆలాపనలో బాగా పాపులర్ అయింది. వాణీ సాహిత్యంలోని లాలిత్యాన్ని,పా టలోని భావాన్ని ఒడిసిపట్టి అలవోకగా ఆలపించడం వాణీ జయరాం సొంతం. వాణీ జయరాం తల్లి ప్రఖ్యాత వీణా విద్వాంసులు రంగ రామనుజ అయ్యంగార్ శిష్యురాలు. ఆమె కర్నూలులో పుట్టి పెరిగారు.

PREMIUM VILLA PLOTS

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

**@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.**

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*



LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens -1&2

## Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

*Call : +91 98666 67353*

# లగ్జరీకి కేరాఫ్ శ్రీ ఆదిత్య హోమ్స్

హైదరాబాద్‌లోని నిర్మాణ రంగంలో శ్రీ ఆదిత్య హోమ్స్‌కి మంచి పేరు ఉంది. నమ్మకమైన కట్టడాలు, ఆకట్టుకునే వసతులు, లగ్జరీకీ కేరాఫ్‌గా శ్రీ ఆదిత్య హోమ్స్ ప్రాజెక్టులు పేరు పొందాయి. 30 సంవత్సరాలుగా నిర్మాణ రంగంలో ఉంటూ, అందరికీ నచ్చేలా ప్రాజెక్టులను నిర్మిస్తూ, కస్టమర్ల శ్రేయస్సే పరమావధిగా శ్రీ ఆదిత్య హోమ్స్ పేరు తెచ్చుకుంది. 1991లో శ్రీ వి.కోటా రెడ్డిచే స్థాపితమై, సమర్థ నాయకత్వంలో మరియు వినూత్న డిజైన్‌లు, తాజా సాంకేతికత, రాజీపడని నాణ్యత మరియు వృత్తిపరమైన నిబద్ధతతో ఖాతాదారులకు అద్భుతమైన ప్రాజెక్ట్‌లను ఎల్లప్పుడూ అందించడానికి నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. ప్రీమియం లొకేషన్‌లు, సౌందర్యం, విలాసవంతమైన డిజైన్‌లు కట్టిపడేస్తాయి. కొంతమంది కస్టమర్‌లు తమ కలల గృహాలను ఆదిత్య హోమ్స్ ప్రాజెక్ట్‌లలో చూస్తామని చెప్పడం కంపెనీ చేపట్టిన ప్రాజెక్టులు ఎలాంటివో అర్థం చేసుకోవచ్చు.

విలాసవంతమైన జీవనానికి బెంచ్‌మార్క్‌గా నిలిచే ప్రాజెక్టులతో, అసాధారణమైన జీవనశైలితో విశ్వసనీయ కస్టమర్‌లను ఆనందపరిచేలా ఈ కంపెనీ ప్రాజెక్టులు ఉంటాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. దానికితోడు ఈ ప్రాజెక్ట్‌లు ప్రతి ఒక్కటి అత్యంత ప్రీమియంతో బాగా కనెక్ట్ చేయబడిన లొకేషన్‌లో ఉన్నాయని చెబుతున్నారు. మరో మాటలో చెప్పాలంటే, లగ్జరీ మరియు ప్రశాంతత యొక్క ఖచ్చితమైన కలయిక.

**ఆదిత్య ఎథీనా**

హైదరాబాదులోని అత్యంత ఖరీదైన ప్రాంతంగా, ఐటీ కంపెనీలకు, ఇతర ప్రముఖ వ్యాపార సంస్థలకు కేంద్రమైన షేక్‌పేటలో శ్రీ ఆదిత్య హోమ్స్‌వారు ఓ ప్రాజెక్టును చేపట్టారు. అదే ఆదిత్య ఎథీనా. 6 ఎకరాలు, 2.71 గుంటలలో ల్యాండ్‌స్కేప్ చేయబడిన లేఅవుట్‌లో విస్తరించి ఉన్న ఆరు ఉబెర్ స్టైలిష్ టవర్‌లతో ఈ ప్రాజెక్టు ఉంది. ప్రీమియం గేటెడ్ రెసిడెన్షియల్ కమ్యూనిటీగా ఉన్న ఆదిత్య ఎథీనా ప్రాజెక్టులో మీరు కోరుకున్న సౌకర్యాలన్నీ కనిపిస్తాయి. ఇది 2000 sft విలాసవంతమైన ఫ్లోర్ స్పేస్ గురించి, ఇది మీరు లైఫ్ కింగ్ సైజ్‌లో జీవించడానికి అనుమతిస్తుంది. ఇది ఏ స్వతంత్ర ప్రాజెక్ట్ కొనుగోలు చేయలేని లేదా అందించని సౌకర్యాల శ్రేణికి సంబంధించినది. DPS స్కూల్ ఖాజాగూడ సమీపంలోని షేక్‌పేటలో నిర్మిస్తున్నారు.



**ఆదిత్య సాన్ క్టమ్**

హైదరబాద్ లోనీ మంచిరేవుల దగ్గర పరిమిత సంఖ్యలో 23 విలాసవంతమైన విల్లాస్ కలిగిన ప్రాజెక్ట్ .

**ఆదిత్య లి గ్రాండియోస్**

జూబ్లీహిల్స్ లో 1.5 acres లో 20 అంతస్తుల టవర్ తో రెసిడెన్షియల్ అపార్ట్ మెంట్ ను లి గ్రాండియోస్ పేరుతో నిర్మిస్తున్నారు.



ప్రాజెక్ట్స్ గురించి మరిన్ని వివరాల కోసం
**శ్రీ ఆదిత్య హోమ్స్**, రోడ్ నెంబర్ 3,
బంజారా హిల్స్ హైదరాబాద్. ఫోన్ 040- 23558673
www.adityahomes.com



NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township with gated community

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

NCC Urban
43 years of Delivering Excellence

12 block vibrant project

3 blocks handover in 2 months

7 blocks are handed over

2 blocks possession in 8 months

Premium towers Blocks 9&10 with 3380sft exclusive 4 BHK towers with CORNER 4 flats per floor with super luxury sit out

**3 BHK -** 1535 sft
**4 BHK -** 2630, 3380 sft

Very few units in few towers available

| | |
|---|---|
| 3 & 4 BHK Luxury Units | All Premium Facilities |
| Excellent Lobbies Wide Corridors | Clubhouse with Amenities |
| Lush Greens | Spacious Floor Plans |



Low density and justified price is the Project USP
Budget range from 1.35 cr to 2.75 cr (3 & 4 BHK ONLY in the project)

NCC *Park Square*

NEAR SWAMY THEATRE, GUNTUR


Only 3 premium units are left Ready to Move, in Premium Project in Guntur

READY TO MOVE-IN




Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: 91001 77701, 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961


Planet Green
The Exotic Lifestyle of 300+ Acres
Planet Green Dates County
back home, invest in nature,
and be welcomed everytime.
Dates County on Srisailam Highway. For better years amidst nature.
Dates County
THE EXOTIC LIFESTYLE
Plots ranging from 200 sq. yds. to 1000 sq. yds.
25-min drive from Hyderabad International Airport
15-min drive from Pharma City
Call +91 9555 700 900
marketing@planetgreen.co.in
thedatescounty.com